ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ:09-2-2026 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. క్రమశిక్షణతో కూడిన ప్రవర్తనే దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరీక్షా పే చర్చా కార్యక్రమంలో అన్నారు.
2. ప్రజలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేసిందేమి లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.
3. పదేళ్లలో పేదలకు ఇళ్లు ఇవ్వని భారత రాష్ట్ర సమితికి ఓట్లు అడిగే హక్కు లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.
4. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రంతో ముగుస్తుంది.

---------------------------

## DAY PM-PPC

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు పరీక్షా పే చర్చా 9వ ఎడిషన్‌లో విద్యార్థులతో సంభాషించారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళనను ఎలా అధిగమించాలో ప్రధానమంత్రి విద్యార్థులకు వివరించారు. చిన్న స్థాయి స్టార్టప్ లతో వ్యాపార ప్రయాణాన్ని ప్రారంభించాలని సూచించారు. సృజనాత్మక ఆసక్తిని వేర్వేరుగా చూడవద్దని ప్రధానమంత్రి కోరారు. ఇవి రెండూ ముఖ్యమైనవని ఒత్తిడి వల్ల కలిగే అలసట, మానసిక భారాన్ని తగ్గించడంలో ఇవి సహాయపడతాయని ప్రధానమంత్రి తెలిపారు.

**S/B – ప్రధాని మోదీ**

పౌర బాధ్యతల ప్రాముఖ్యతను తెలియజేస్తూ... చెత్త వేయకపోవడం, రోడ్లపై ఉమ్మివేయకపోవడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం, ఆహారాన్ని వృథా చేయకపోవడం వంటి ప్రాథమిక నియమాలను పాటించాలని విద్యార్థులను ప్రధానమంత్రి కోరారు. క్రమశిక్షణతో కూడిన ప్రవర్తనే దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. 'వోకల్ ఫర్ లోకల్' వంటి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, భారతీయ ఉత్పత్తులను ఎంచుకోవడం ద్వారా దేశీయ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని చెప్పారు. పౌరులు తీసుకునే ప్రతి చిన్న అడుగు 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునేందుకు తోడ్పడుతుందని ప్రధానమంత్రి అన్నారు.

**S/B – ప్రధాని మోదీ**

కృత్రిమ మేధస్సు (AI), సాంకేతికతను చూసి భయపడాలా? దానిని కెరీర్ నిర్మాణానికి ఎలా ఉపయోగించుకోవాలి? అనే ప్రశ్నకు స్పందిస్తూ, సాంకేతికతను చూసి భయపడాల్సిన అవసరం లేదని ప్రధాన మంత్రి అన్నారు. అవగాహనతో, బాధ్యతతో నేర్చుకోవాలని దానిని అభివృద్ధికి ఒక సాధనంగా ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు.

విద్య విస్తృత పాత్రను ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి, అది వ్యక్తిగత అభివృద్ధికే కాక సామాజిక జీవితానికి కూడా ఎంతో అవసరమని అన్నారు. క్రీడలు రోజువారీ జీవితంలో భాగంగా మారాలని, విద్యార్థులు రోజుకు కనీసం ఒకసారి శ్వాసకు సంబంధించిన అభ్యాసాలు చేయాలని సూచించారు. నేర్చుకోవడం అంటే కేవలం చదవడమే కాకుండా, వ్రాయడాన్ని సాధన చేయాలని చెప్పారు.

**ఎస్ఎస్డీ**

---------------------

**కిషన్ రెడ్డి**

రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు చేసిందేమి లేదని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి విమర్శించారు. పట్టణాలు, మున్సిపాలటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు అందిస్తున్నదని మంత్రి తెలిపారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మెట్ పల్లి చౌరస్తాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలకు పెద్ద ఎత్తున నిధులు అందిస్తున్నదని తెలిపారు.

**డెస్క్**

---------------------------

**భట్టి విక్రమార్క**

పదేళ్లలో పేదలకు ఇళ్లు ఇవ్వని భారత రాష్ట్ర సమితికి మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరుపున ఆయన ప్రచారం నిర్వహించారు. మధిరలో కాంగ్రెస్ పార్టీ ఈరోజు భారీ ర్యాలీ నిర్వహించింది. మధిర మునిసిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మునిసిపాలిటీగా అభివృద్ధి చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

**పిటిసి, ఖమ్మం**

--------------------------

**మునిసిపల్ ఎన్నికలు లీడ్**

రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికలు కీలక ఘట్టానికి చేరుకున్నాయి. ఎన్నికల ప్రచారం ఈరోజు సాయంత్రంతో ముగుస్తుంది. రాష్ట్రంలోని 116 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఈనెల 11 వతేదీన పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసిన అనంతరం, అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు ఇంటింటికీ తిరిగి ఓటర్లను కలుస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీల రాష్ట్ర స్థాయి నాయకులు, స్టార్ క్యాంపెయినర్లు ఆయా మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్లలో విస్తృత పర్యటనలు

చేపట్టారు. ప్రధాన రాజకీయ పార్టీల రాష్ట్ర అధ్యక్షులు వివిధ జిల్లాలలో పర్యటించి మునిసిపల్ ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాల గురించి కాంగ్రెస్ పార్టీ వివరిస్తుండగా, కేంద్ర ప్రభుత్వం పట్టణాలకు, నగరాలకు ఇచ్చిన నిధుల గురించి చెబుతూ, స్థానిక సమస్యలు ప్రస్తావిస్తూ కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు ప్రచారం సాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రస్తావిస్తూ బి.ఆర్.ఎస్ నుంచి మాజీ మంత్రులు కె.తారక రామారావు, హరీష్ రావులు ప్రచారం సాగిస్తున్నారు. పోలింగ్ జరిగే పోలింగ్ జరిగే ప్రాంతాల్లో స్థానిక సెలవు దినంగా ప్రకటించాలని ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం, ఆయా జిల్లాల కలెక్టర్లకు సూచించింది.

-డెస్క్

-------------------------

**బీజేపీ విజయ సంకల్ప యాత్ర**

కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి 50 సీట్లు ఖాయమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. నిన్న రాత్రి కరీంనగర్ లో బిజెపి నాయకత్వంలో 'విజయ సంకల్ప ర్యాలీ' నిర్వహించారు. బీజేపీ తెలంగాణ ఇంఛార్జీ, మహారాష్ట్ర ఐటీ మంత్రి ఆశీష్ షెల్లార్, మాజీ ఎంపీ, నవనతీ కౌర్ ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... కరీంనగర్ కార్పొరేషన్ లో బీజేపీ 50 సీట్లు గెలిచి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోబోతున్నదని దీమా వ్యక్తం చేశారు.

పిటిసి, కరీంనగర్

-------------------------

**సీతక్క**

ములుగు జిల్లాలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున ఈరోజు ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటర్లు తమ ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వేసి గెలిపించాలని కోరారు. ములుగులో ఇప్పటికే అభివృద్ధి పనులు చేస్తున్నామని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ...

**బైట్ ... సీతక్క**

పిటిసి, ములుగు

-----------------------------

**తుమ్మల**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని, గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నిన్న రాత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసి వెలుగులు నింపుతామని అన్నారు.

**బైట్ - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

పిటిసి, రాజన్న సిరిసిల్ల

--------------------------------

**వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

వికారాబాద్ జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలకు ఈరోజు సాయంత్రం 5 గంటలతో ఎన్నికల ప్రచారం ముగుస్తుందని జిల్లా ఎస్పీ  స్నేహ మెహ్రా తెలిపారు. ప్రచారం ముగిసిన అనంతరం ఎలాంటి ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ

నిబంధనలను అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ ఆదేశించారు..

పిటిసి, వికారాబాద్

------------------------

**MBNR మున్సిపల్ కమిషనర్**

మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి వెల్లడించారు.

**Byte: రామాంజుల రెడ్డి**

**PTC MBNR**

--------------------------

**ఎన్నికల ప్రచారం**

మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రచారానికి ఈరోజు ఆఖరి రోజు కావడంతో ఆసిఫాబాద్ జిల్లాలోని రెండు మున్సిపాలిటీలలో ప్రచారం పతాక స్థాయికి చేరింది. ప్రచారం చివరి రోజున అన్ని పార్టీలు భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నాయి.

పిటిసి, ఆసిఫాబాద్

----------------------------

**B. KGM**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 110 మంది, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో 22

మంది, అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో 27 మంది సేవా ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు వేశారని కలెక్టర్ తెలిపారు.

**PTC- KGM**

----------------------------